

• మాట్లాడుతున్న ఈరవత్రి అనిల్



• పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ఈరవత్రి అనిల్



• నందిపేట కేజీబీవీ విద్యార్థుల ప్రదర్శన



• జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఈరవత్రి అనిల్

జిల్లాను మరింత అభివృద్ధి చేస్తాం

- జిల్లాలో నిజాంషుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు చర్యలు
- గల్ఫ్ కార్మికుల కోసం బోర్డు ఏర్పాటు
- ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ద్వారా మహిళలకు మేలు
- ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండులక్షల రుణమాఫీ
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి
- స్వాతంత్ర్య వేడుకల్లో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్





నిజామాబాద్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాను అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని, దేశవ్యాప్తంగా ఎంతో పేరున్న జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్ అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం పోలీసుపరేడ్ మైదానంలో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా అంటేనే వ్యవసాయానికి పేరుందన్నారు. రాష్ట్రస్థాయిలోనూ ఈ జిల్లాకు పసుపు, ఇతర పంటలు పండించడంలో పేరు వచ్చిందన్నారు. వరి అత్యధికంగా పండించే జిల్లాగా మొదటి వరుసలో ఉంటుందన్నారు. పసుపు పండించడంలో దేశ వ్యాప్తంగా జిల్లాకు పేరు ఉందన్నారు. రాష్ట్రస్థాయిలో అంకాపూర్ గ్రామానికి ప్రత్యేక పేరుందని ఆయన అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు వారి జీవితాలను, ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాల స్ఫూర్తిని ప్రతి తరానికీ తెలియజేసే విధంగా ప్రతి ఒక్కరూ పూనుకోవాలని ఆయన కోరారు.

షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు ఏర్పాట్లు

జిల్లాలో కీలకమైన నిజాం షుగర్ ఫ్యాక్టరీని పునఃప్రారంభించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు. ఫ్యాక్టరీ పునరుద్ధరణపై మంత్రి శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేశారని, ఇప్పటికే కొన్ని బకాయిలను కూడా విడుదల చేశారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే ప్రజాసమస్యల పరిష్కారంలో చొరవ చూపిందన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంతో పాటు ఇందిరమ్మ గ్రామ సభలను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించామన్నారు. ట్రాన్స్‌జెండర్లకు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణాలను కల్పించామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 3.82 కోట్ల మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారని ఆయన తెలిపారు. దీని ద్వారా మహిళలకు 143.56 కోట్ల రూపాయల లబ్ధి జరిగిందని తెలిపారు.

జిల్లాలో 70,084 మంది రైతులకు రుణ మాఫీ

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు హామీలు ఇచ్చిన విధంగానే రెండు లక్షల రుణమాఫీని చేసిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటికే లక్షన్నర లోపు ఉన్న రైతుల రుణమాఫీ చేశామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు లక్షన్నర లోపు రుణాలు ఉన్న 70,084 మంది రైతులకు 452.12 కోట్ల రూపాయలను రుణమాఫీ చేశామన్నారు.

త్వరలోనే గల్ఫ్ బోర్డు ఏర్పాటు

రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేస్తుందన్నారు. త్వరలోనే గల్ఫ్ బోర్డును ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ బోర్డు ఏర్పాటు ద్వారా గల్ఫ్ కార్మికుల కోసం ప్రత్యేక పాలసీని తీసుకువస్తామన్నారు. గల్ఫ్ బోర్డు ఏర్పాటు ద్వారా వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందన్నారు. రెండు రోజుల క్రితం నిర్మల్ జిల్లా వాసి నాందేవ్ గల్ఫ్‌లో పడుతున్న కష్టాలను సోషల్ మీడియాలో చూసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లానని ఆయన తెలిపారు. అక్కడి గల్ఫ్ ఎంబార్స్ దృష్టికి కూడా తీసుకువెళ్లానని ఆయన తెలిపారు. అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా జిల్లాలో 21,534 మంది ఇప్పటి వరకు ఉచిత వైద్యం, చికిత్సలు చేయించుకున్నారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేటు ఆసుపత్రుల్లో సర్జరీలు ఎక్కువ మొత్తంలో చేయించుకుంటూ ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని అన్నారు. పేదలకు మరింత మెరుగ్గా వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం ఆసుపత్రుల్లో కూడా మౌలిక వసతులను మెరుగుపరుస్తుందన్నారు.

సొంతింటి కల నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం

రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కల నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ పథకం కింద ఈ ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రంలో 4లక్షల 50 వేల గృహాలను నిర్మించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండ్ల నిర్మాణం చేపడుతామని అన్నారు. అర్హులైన పేదలందరికీ ఈ పథకాన్ని వర్తింపజేస్తామన్నారు. ఇళ్లను మంజూరు చేయడంతో పాటు నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలను అందిస్తామని ఆయన తెలిపారు.

జిల్లాలో 2,25,992 కుటుంబాలకు మహాలక్ష్మి లబ్ధి

మహాలక్ష్మి పథకం కింద కేవలం 500 రూపాయలకే ప్రభుత్వం వంట గ్యాస్ సరఫరా చేసే కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఈ పథకం కింద జిల్లాలో 2లక్షల 25 వేల 992 కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ కుటుంబాలకు ఇప్పటి వరకు 4లక్షల 46వేల 131 గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశామన్నారు. ఈ పథకం కింద సబ్సిడీ రూపంలో 13.47 కోట్ల రూపాయలను అందించామన్నారు. గృహజ్యోతి పథకం కింద జిల్లాలో 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తుందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 13లక్షల 84వేల046 జీరో బిల్లులు జారీ చేయడం జరిగిందన్నారు. మొత్తం 53.03 కోట్ల రూపాయలను సబ్సిడీ రూపంలో అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ధర్మపురి అర్వింద్, ఎమ్మెల్యేలు భూపతిరెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్‌రెడ్డి, మేయర్ నీతూకిరణ్, రాష్ట్ర సహకార సంఘాల లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ రమేష్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, జిల్లా న్యాయాధికారి కుంచాల సునీత, సీపీ కల్మేశ్వర్ సింగనెవార్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మంద మకరంద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులాచారి, జిల్లా అధికారులు, ఇతర నేతలు పాల్గొన్నారు.





ఇరిగేషన్ కార్యాలయం వద్ద అధికారి కోసం ఎదురుచూస్తున్న స్వీపర్

ఇరిగేషన్ కార్యాలయంలో ఎగరని జెండా

- ఏఈతోపాటు హాజరుకాని సిబ్బంది
- అన్ని సర్ది వెనుదిరిగిన కార్యాలయ స్వీపర్
- కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో ఘటన

కమ్మర్‌పల్లి, ఆగస్టు 15: జిల్లా వ్యాప్తంగా పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించినప్పటికీ మండల కేంద్రంలోని ఇరిగేషన్ కార్యాలయంలో మాత్రం జాతీయ జెండా ఎగరలేదు. మహిళా సమాఖ్య కార్యాలయంలో కొనసాగుతున్న మండల ఇరిగేషన్ కార్యాలయంలో పతాకావిష్కరణకు అన్ని సిద్ధం చేశారు. మండల ఇరిగేషన్ ఏఈ ప్రీతం శేఖర్‌తోపాటు జూనియర్ అసిస్టెంట్, అటెండర్ వేడుకలకు హాజరుకాలేదు. దీంతో జెండా ఆవిష్కరణకు సిద్ధం చేసిన మహాత్మాగాంధీ, అంబేద్కర్ చిత్రపటాలను సర్దేసి కార్యాలయ స్వీపర్ (మహిళ) ఇంటిదారి పట్టింది. అయితే పక్కనేగల రైతువేదిక, ఐకేపీ కార్యాలయాల్లో పతాక ఆవిష్కరణలో పాల్గొన్న తహసీల్దార్, ఎంపీడీవో ఇదే వరుసలోగల ఇరిగేషన్ కార్యాలయం ముందు నుంచే వెళ్లినప్పటికీ ఎవరు ప్రశ్నించలేదు. ఈ విషయమై అక్కడే ఉన్న స్వీపర్‌ను విలేఖరులు ప్రశ్నిస్తే 'మా సారు రాలేదు.. అన్ని సర్ది ఇంటికి వెళ్తున్న' అని సమాధానం చెప్పింది. కాగా, ఇరిగేషన్ ఏఈ ప్రీతం శేఖర్ కోనాపూర్ గ్రామపంచాయతీకి ప్రత్యేక అధికారిగా కొనసాగుతున్నారు. అయితే అక్కడ కూడా ఆయన వేడుకలకు హాజరు కాకపోవడం గమనార్హం.



రెండు లక్షల రుణమాఫీకి ఏర్పాట్లు

- జిల్లాలో 15,724 మంది రైతులకు ప్రయోజనం

నిజామాబాద్ అర్బన్, ఆగస్టు 15: రాష్ట్ర ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రెండు లక్షల లోపు పంట రుణమాఫీలో శుక్రవారం నుంచి మూడో విడత కింద రెండు లక్షలలోపు రుణం ఉన్న రైతులకు రుణమాఫీకి సర్వం సిద్ధమైంది. గత నెల 18న లక్ష వరకు పంటల రుణ మాఫీ చేసిన ప్రభుత్వం జూలై 31లోగా లక్షా 50వేలలోపు రుణాలున్న రైతులకు రుణమాఫీ చేసింది. గురువారం రెండు లక్షలలోపు రుణాలను మాఫీ చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో జిల్లాలో రెండులక్షలలోపు రుణాలు తీసుకున్న రైతులకు వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయనున్నారు. మొదటి విడతలో లక్షలోపు జిల్లా వ్యాప్తంగా 44,469 మంది రైతులకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం రైతుల ఖాతాల్లో 225 కోట్ల 61లక్షల 66,416 రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేసింది. లక్షా 50వేల లోపు పంట రుణం కలిగిన 22,868 మంది రైతుల ఖాతాల్లో 210 కోట్ల 53లక్షల 87వేల 938 రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశారు. మూడవ విడత కింద రెండులక్షలలోపు పంట రుణాలు మాఫీ పొందనున్న రైతుల జాబితాను వ్యవసాయ శాఖ అధికారులు సిద్ధం చేశారు. జిల్లాలో రెండులక్షలలోపు రుణాలు మాఫీ కానున్న రైతులు 15వేల, 724 మందిని అధికారులు గుర్తించారు. వీరికి 190 కోట్ల 33లక్షల 29వేల 728 రూపాయలను వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయనున్నారు. లక్షలోపు 44,469 మంది రైతులకు రుణమాఫీ కాగా, లక్షా 50వేలలోపు 22, 868 మంది రైతులకు లబ్ధిచేకూరింది. రెండులక్షలలోపు 15వేల 724 మంది రైతులకు రుణమాఫీ కానుంది. జిల్లాలో మొత్తం రెండులక్షలలోపు రుణమాఫీ పొందిన రైతులు 83వేల 61 మంది ఉన్నారు.

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

- ఉత్సాహంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు
- అధికారులు, ఉద్యోగులకు అవార్డులు

నిజామాబాద్ అర్బన్, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నగరంలోని పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. వ్యవసాయ శాఖ శకటం రైతు రుణమాఫీ, పౌరసరఫరాల శకటం గృహ జ్యోతి, విద్యుత్ శాఖ శకటం ఉచిత కరెంటు, గ్రామీణాభివృద్ధి శాఖ శకటం స్వచ్ఛదనం పచ్చదనం, వైద్య ఆరోగ్య శాఖ శకటం పరిసరాల పరిశుభ్రత తదితర ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూ సాగాయి. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణంపై వివరిస్తూ శకటం సాగింది.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..

స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మోపాల్, నందిపేట్ కేజీబీవీ బాలికలతో పాటు నవీపేట జడ్పీ విద్యార్థులు దేశభక్తి గేయాలపై చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులను రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్, అధికారులు అభినందిస్తూ బహుమతులను అందజేశారు.

అధికారులు, ఉద్యోగులకు అవార్డులు..

జిల్లాలో వివిధ శాఖల్లో పని చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు ఉత్తమ సేవలకు గాను ప్రశంసాపత్రం, జ్ఞాపికతో సన్మానించారు. అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, డిప్యూటీ రిజిస్ట్రార్ పాపారావు, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ రాజేందర్, ఇతర జిల్లా స్థాయి అధికారులతో పాటు కలెక్టరేట్, కలెక్టరేట్ పేషీ, రెవెన్యూ, మార్కెటింగ్, మైన్స్, సాంఘిక సంక్షేమ, తునికలు కొలతలు, ప్రణాళిక కార్యాలయం, జిల్లా విద్యాశాఖ, మున్సిపల్, మిషన్‌భగీరథ, పోలీస్, వ్యవసాయ తదితర శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన 286 మంది ఉద్యోగులకు అవార్డులను అందజేశారు.



• వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో..



• పంచాయతీరాజ్ శాఖ..



• పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో..



• డీఎం హెచ్‌వో ఆధ్వర్యంలో..

ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు

కామారెడ్డిటౌన్, ఆగస్టు 15:స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన వేడుకలలో జిల్లాలోని ఆయా పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. దేశభక్తి ఉప్పొంగేలా విద్యార్థులు నృత్యాలు చేస్తు వీక్షకులను ఉత్స హపరిచారు. మొదట పల్వంచ జడ్పీహెచ్ఎస్ విద్యా ర్థులు, కామారెడ్డి బీసీ బాలికల వసతి గృహ విద్యార్థులు, జడ్పీహెచ్ఎస్ గంజ్ పాఠశాల, రెడ్డిపేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు నృత్యాలు చేశారు.కాగా మధుర లాబన హోరియా నృత్యాన్ని ప్రత్యేకంగా ప్రదర్శిం చారు. మాచారెడ్డి కేజీబీవీ పాఠ శాల విద్యార్థులు యోగసనాలు వేసిన తీరును అందరిని మంత్ర ముగ్దులనుచేశాయి. చిన్నారులు వివిధ రకాల ఆసనాలతో అద్భుత ప్రదర్శన ఇవ్వడంతో తెలంగాణ టూరిజం డెవ లప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, ఎమ్మెల్యే వెంకటర మణారెడ్డి, కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్,ఎస్పీ సింధూశర్మలు ప్రత్యేకంగా వారి వద్దకు వచ్చి ఆ సమూహ సభ్యులను అభి నందించి ప్రశంస పత్రాలు, అవార్డు అందించారు. మిగిలిన విద్యార్థులకు ప్రశాంసపత్రాలు,అవార్డులు అందించారు.







ఖిల్లా రామాలయాన్ని సందర్శించిన ఎల్వీ ప్రసాద్ వైద్యశాల బృందం

డిచ్‌పల్లి, ఆగస్టు 15: చరిత్రాత్మక ఖిల్లా డిచ్‌పల్లి రామాలయంను గురు వారం నిర్మల్ జిల్లా ముథోల్ కు చెందిన ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల సభ్యులు సందర్శించారు. రామాయంపై ప్రత్యేక పూజలు చేసిన వైద్య సిబ్బంది ఆలయ చరిత్రను నిర్మాన కట్టడాలను ప్రదాన అర్చకులు వివరిం చారు. ఆలయ నిర్మాణం చూసి సబ్యులు మంత్రముగ్దులు అయ్యారు.



స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం


శ్యామ్‌సుందర్‌రెడ్డిని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

పెర్కిట్, ఆగస్టు15: 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఆర్మూర్ పట్టణంలో స్వాతంత్ర్య సమర యోధులు ఏలేటి శ్యామ్‌సుందర్‌రెడ్డిని బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్యామ్‌సుందర్‌రెడ్డి స్వాతంత్ర్యం కోసం పోరాడిన అంశాలను బీజేపీ నాయకులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్, ఆర్మూర్ పట్టణ ప్రధానకార్యదర్శి పులి యుగంధర్, ఉపాధ్యక్షుడు దోండి ప్రకాష్, కార్యదర్శి కిరణ్, ఓబీసీ మోర్చ పట్టణ అధ్యక్షుడు బాశెట్టి రాజ్‌కుమార్, బీజేవైఎం ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు కలిగోట ప్రశాంత్, గిరిజనమోర్చ పట్టణ అధ్యక్షుడు కేలోత్ పీర్‌సింగ్‌నాయక్, తోగర్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు. అలాగే జర్నలిస్టు కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కాలనీ అధ్యక్షుడు సుంకె శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సామాజిక సేవకుడు అబ్దుల్‌హుస్సైన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు కొక్కెర భూమన్న, సభ్యులు గడ్డం శంకర్, ఎల్‌టి.భూమన్న, ఎర్రభూమయ్య, రాజు, నరహరి, సాయన్న, అరుణ్, ప్రవీణ్, సతీష్, పాల్గొన్నారు.

రేపు హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బోధన్ బంద్

బోధన్‌రూరల్,ఆగస్టు15: శనివారం బోధన్‌లో హిందు సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందని హిందు సంఘాల ఐక్యవేదిక నాయకులు అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగతున్న దాడులను నిరసిస్తూ శనివారం బంద్‌కు పిలుపునిస్తున్నామన్నారు. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్‌ల కోసం జరిగిన నిరసనలు క్రమంగా అక్కడ మైనారిటీలుగా ఉన్నా హిందువులపై హత్యలు, అత్యాచారాలకు దారి తీయడం జరిగిందని ఆరోపించారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా శనివారం బోధన్ బంద్‌కు విద్యా సంస్థలు, వ్యాపార సముదాయాలు సహకరించాలని కోరారు. శనివారం సాయంత్రం 6గంటలకు అంబేద్కర్ చౌరస్తాలో కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ కార్యక్రమం ఉంటుందని హిందు బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హిందు సంఘాల ఐక్య వేదిక నాయకులు సుధాకర్ చారి, బాలరాజు, రామరాజు, వినోద్, గోపికిషన్, లక్ష్మణ్ చౌహాన్, కుషల్ పటేల్, పులి సాయిలు, వాసు, హరికృష్ణ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

'ఆంధ్రజ్యోతి'లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) గ్రామంలో గల 'ఆంధ్రజ్యోతి' యూనిట్ కార్యాలయంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎడిషన్ ఇన్‌చార్జి గుడ్ల సంజీవ్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ వేడుకల్లో బ్యూరో ఇన్‌చార్జి పి.సంపత్‌రావు, ప్రొడక్షన్ ఇన్‌చార్జి శంకరాచారి, టెక్నికల్ ఇన్‌చార్జి నరేష్ చౌదరి, సబ్ ఎడిటర్లు నర్సింహారావు, సుభాష్ చంద్ర, సీనియర్ ఫొటో గ్రాఫర్ రతన్‌కుమార్, ఆర్‌సీ ఇన్‌చార్జి ఆంజనేయులు, హెచ్‌ఆర్ రవి, స్టోర్ ఇన్‌చార్జి భూమేష్, సెక్యూరిటీ సిబ్బంది సాజిద్, కిషన్, శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.


జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎడిషన్ ఇన్‌చార్జి గుడ్ల సంజీవ్ కుమార్



వాడవాడలో స్వాతంత్ర్య వేడుకలు

ఎడపల్లి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ధన్వాల్, మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి ప్రదీప్, గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రత్యేక అధికారి శంకర్ నాయక్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై వంశీ కృష్ణారెడ్డి, ప్రభుత్వ, ప్రైవేట్, ఆయా కార్యాలయాల వద్ద అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమాలలో మండలంలోని వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల ఆయా పాఠశాలల ప్రదానోపాధ్యాయులు పాల్గొన్నారు.

రెంజల్ : 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో, వివిధ పార్టీల కార్యాలయాల్లో జాతీయజెండాను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి వాజీద్ హుస్సేన్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దాసరి శ్రావణ్ కుమార్, రెంజల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ సాయన్న, వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నృత్యాలు అలరించాయి. అనంతరం విద్యార్థులకు క్రీడపోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మండల మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెడికల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు దయాకర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మొబిన్ ఖాన్, మాజీ జడ్పీటీసీ, బోధన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగభూషణం రెడ్డి, తాజా మాజీ సర్పంచ్‌లు రమేష్‌కుమార్, జావీదోద్దీన్, సవిత, సునీత నర్సయ్య, జాదవ్ సునీత బాబునాయక్, వికార్ పాషా, సాయిరెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

పెర్కిట్: మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో తిరుమల, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సత్యనారాయణ, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో లావణ్య, ఎంఆర్‌సీ భవనంలో ఎంఈవో ఆంధ్రయ్య, ఐకెపీ కార్యాలయంలో ఏపీఎం ప్రమీల పతాకావిష్కరణ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రవీన్‌కుమార్, కేజీబీవీలో ప్రత్యేక అధికారిణి స్వప్న, భారతమాత విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు ముత్యాల రాములు, గిర్మాజీ గోపి పతాకావిష్కరణ చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించి విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాలెం, తిమ్మాపూర్, శెట్‌పల్లి, తదితర గ్రామాల్లో గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు పతాకావిష్కరణ చేశారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రజలు, అధికారులు ఘనంగా జరుపుకున్నారు. జక్రాన్‌పల్లి తహసీల్దార్ కిరణ్మాయి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయాధికారిణి దేవిక, విద్యవనరుల కేంద్రంలో ఎంఈవో శ్రీనివాస్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సీహెచ్. తిరుపతి, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ రవీందర్, పశువుల కార్యాలయంలో పశువైద్యాధికారి శిరీష, ఐకెపీ కార్యాలయంలో ఏపీఎం రవీంధర్‌రెడ్డిలు, మునిపల్లి, బ్రహ్మణ్‌పల్లి, కొలిప్యాక్ సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మన్‌లు ఎం.సాయిరెడ్డి, ఆర్మూర్ గంగారెడ్డి, అన్వేష్‌రెడ్డి, నాగ శ్రీనివాస్, జాతీయ జెండాలను ఎగురవేశారు.. అలాగే అన్ని గ్రామాల్లో పంచాయతీల్లో ప్రత్యేక అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల్లో ప్రదానోపాధ్యాయుల జాతీయజెండాలను ఎగురవేశారు. పాఠశాలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

మాక్లూర్: మండలంలోని 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం మండలంలోని తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాల యం, ప్రాథమిక సహకార సంఘం, శ్రీచంద్ర టెక్నో స్కూల్‌తో పాటు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు పలు వేషాదారణ, నృత్యప్రదర్శనతో ఆహుతులను ఆకట్టుకున్నారు

నలంద పాఠశాలల్లో ..

పెర్కిట్, ఆగస్టు 15 : మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో గల నలం ద పాఠశాలలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు పలు సాంస్కృతిక నృత్యాలు, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు ఎంతగానో అలరించారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ప్రసాద్, సాగ ర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు. అలాగే బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల వేషాధారణలో నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రవి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎస్సైలు

ముప్కాల్, ఆగస్టు15: బాల్కొండ నూతన ఎస్సై బి.నరేష్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్సై యాసిర్‌అర్పాత్ నిజామాబాద్ రెండవటౌన్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్ళగా నరేష్‌కు పూర్తి బాధ్యతలు అప్పగించారు. గతంలో బజార్‌హత్నూర్ నుంచి బదిలీపై రాగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం పని చేస్తానని, అందరి సహకారంతో చట్ట పరిధిలో పని చేస్తానని అన్నారు.

వేల్పూర్: వేల్పూర్ నూతన ఎస్సైగా నాగనాథ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన వినయ్‌కుమార్ నవీపేట్ ఎస్సైగా బదిలీ వెల్లడంతో బోదన్‌రూరల్ ఎస్సై విధులు నిర్వహించిన నాగనాథ్ బదిలీపై వేల్పూర్ ఎస్సైగా బాధ్యతలు తీసుకున్నారు.

ఆర్మూర్‌రూరల్: భీమ్‌గల్ ఎస్సైగా జి.మహేష్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన హరిబాబు నందిపేటకు బదిలీ కాగా ఆయన స్థానంలో నిజామాబాద్‌రూరల్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించిన మహేష్ ఎస్సైగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతీఒక్కరు సహకరించాలని కోరారు. గ్రామాల్లో సంచరించే అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, అలాంటి వారు కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఏర్గట్ల : ఏర్గట్ల మండల పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైగా బి రాము గురువారం బాధ్యతలు స్వీకరించారు. బదిలిలో భాగంగా భోత్ పోలీస్ స్టేషన్ నుండి ఏర్గట్లకు వచ్చిన ఎస్సై బి రాము మాట్లాడుతూ మండలంలో నేరాలను అదుపులో ఉంచడానికి తన వంతు కృషి చేస్తానని, ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు.

కమ్మర్‌పల్లి బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా నరేందర్

కమ్మర్‌పల్లి, ఆగస్టు 15: కమ్మర్‌పల్లి బీఆర్‌ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడుగా కమ్మర్‌పల్లికి చెందిన కొంటికంటి నరేందర్ ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం గ్రామశాఖ సభ్యుల సమావేశం పార్టీ కార్యాయలంలో మండల పార్టీ అధ్యక్షుడు రేగుంట దేవేందర్ అదక్షతన జరిగింది. ఈ సందర్భంగా గ్రామశాఖ అధ్యక్షుడి బాధ్యతలు నరేందర్ అప్పగించారు.,ఈ సందర్భంగా నరేందర్‌ను శాలువకప్పి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, గడ్డం స్వామి, మాజీ ఎంపీటీసీ మైలారం సుధాకర్, నాయకులు కోరె నర్సయ్య, మురళి, సంత రాజేశ్వర్, బద్రి, సుభాష్ గౌడ్, సుమన్, హరీష్, కొత్తపల్లి రఘు, అశోక్, ఓంకర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల అందజేత


విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేస్తున్న దృశ్యం

రుద్రూరు, ఆగస్టు 15 : రుద్రూరు జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో ప్రతిభ గల విద్యార్థులకు గురువారం కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ అంబేద్కర్ విద్యజ్యోతి స్కాలర్‌షిప్‌ను మెరిట్ విద్యార్థులకు అందజేసినట్లు కెనరా బ్యాంకు మేనేజర్ ఈరు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, బ్యాంకు సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లిలో మృతుల కుటుంబాలకు పరామర్శ

జక్రాన్‌పల్లి, ఆగస్టు15: మండలంలోని బ్రహ్మణ్‌పల్లి గ్రామంలో గురువారం మృతుల కుటుంబాలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్‌కులచారి పరామర్శిం చారు. బీజేపీ నాయకులు జంగం గోపి గుండె పోటుతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. సీనియర్ నాయకులు ఉట్నూర్ గంగా దర్ తండ్రి ఇటీవల మరణించగా ఆయ న కుటుంబ సభ్యులను, బూత్ కమిటీ అధ్యక్షుడు మోహన్ తల్లి మృతి చెంద గా ఆయన కుటుంబసభ్యులను పరా మర్శించారు.అనారోగ్యంతో చికిత్స పొం దుతున్న పార్టీకార్యకర్త అశోక్‌ను బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి పరా మర్శించారు. ఆయన వెంట మండల బీ జేపీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ నా యకులు జగడం పోశన్న, కొప్పు రా జేం దర్, అశోక్, తిరుపతిరెడ్డి, కిషన్‌నా యక్, పృథ్వీ రాజ్,వీడీసీకార్యకర్తలు ఉన్నారు.

తల్వేదలో అన్నదానం

నందిపేట, ఆగస్టు15: నందిపేట మండలంలోని తల్వేద గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం సాయిబాబా మందిరంలో అన్నదానం నిర్వహించారు. రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయడంతో హర్షం వ్యక్తం చేశారు. ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ పి.వినయ్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్వేద గ్రామశాఖ కార్యవర్గం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

ముప్కాల్, ఆగస్టు15: ముప్కాల్ మండల కేంద్రంలోని గంగామణి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో తోటి విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశారు.కరోనా సమయంలో గంగామణి భర్త చనిపోగా ఇటీవల అనారోగ్యంతో గంగామణి(లావణ్య) మృతి చెందారు. దీంతో వారి కుటుంబానికి బాసటగా నిలిచిన ఫత్తేపూర్ పాఠశాల 1996- 97బ్యాచ్ పూర్వవిద్యార్థులు రూ.26వేల 500నగదును అందజేశారు. మాజీఎంపీపీ జోగు నర్సయ్య, గణేష్, నవీన్, ప్రవీన్, సాయిరెడ్డి, గంగరాజ్యం, గోవర్ధన్, రాజేందర్, రాజేశ్వర్, వినోద, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ కాలువలో పడి యువకుడి మృతి

మెండోర, ఆగస్టు15: మండల కేంద్రానికి చెందిన గుంటి రవి(36) కాకతీయ కాలువలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుడు రెండు రోజులుగా ఇంటికి రాక పోవడంతో ఆందోళన చెందిన కుటుంబసభ్యులు మృతుడి ఆచూకి కోసం ఆరా తీయగా గురువారం ఉదయం కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ శివారులో కాకతీయ కాలువతో మృతుడి మృతదేహం లభ్యమైనట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు. మృతుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రవి మృతితో మెండోరలో విషాద చాయలు అలుముకున్నాయి.

కోటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా హన్మంతు

కోటగిరి,ఆగస్టు15: కోటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గైక్వాడ్ హన్మంత్‌ను నియమిస్తూ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఉత్తర్వులను జారీ చేసింది. చైర్మన్‌గా హన్మంతు(సుంకిని), వైస్ చైర్మన్ అనిల్ కుమార్(కోటగిరి), సభ్యులుగా శ్రీకాంత్, హమీద్, శంకర్, యశ్వంత్, హైమద్, పావని, గంగారాం, జగన్నాథ్ రావు, శంకర్,రవి కిరణ్, శ్రీనివాస్‌లు ఎంపికయ్యారు.

వాలీబాల్ పోటీల విజేతలకు నగదు బహుమతి

ఏర్గట్ల, ఆగష్టు 15: 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన జట్లకు గురువారం నగదు బహుమతులు అందజేశారు. అందులో భాగంగా ప్రథమ జట్టుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్ 3వేలు, ద్వితియ జట్టుకు తుపాకుల శ్రీనివాస్ గౌడ్ 15 వందలు, తృతియ జట్టుకు నితిన్ భూపతి రాజ్ వెయ్యి రూపాయలు అందజేశారు.

దూదిగాం మాజీసర్పంచ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

మెండోర, ఆగస్టు15: మండలంలో దూదిగాం గ్రామ మాజీసర్పంచ్ పసుల సుజాత శ్రీని వాస్ బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్‌కుమార్ సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, రాష్ట్ర ప్రజలకు న్యాయం జరుగుతుందని, నియోజకవర్గంలో ముత్యాల సునీల్‌కుమార్ నాయకత్వంలో పని చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సరికల రాజారెడ్డి, శీను,రఫీ,రాజేందర్,కాంగ్రెస్‌నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

రుద్రూరు, ఆగస్టు 15 : చికిత్స పొందుతూ ఓ వృద్ధుడు మృతి చెందిన సంఘటన రుద్రూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రుద్రూరు మండలం అంబం గ్రామానికి చెందిన కొలడి నర్సయ్య (76) అనే వృద్ధుడు ఈనెల 13వ తేదిన తన ద్విచక్ర వాహనం (ఎక్సెల్)పైన చిక్కడ్‌పల్లి గ్రామానికి వెళుతుండగా మార్గమధ్యలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడటంతో తలకు, చేతులకు, కాళ్ళకు గాయాలయ్యాయి. వెంటనే నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బుధవారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కూతురు పాపవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

చేపలు పట్టేందుకు వెళ్లి ఒకరి మృతి

రుద్రూరు,ఆగస్టు 15: చేపలు పట్టేందుకు వెళ్లి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన రుద్రూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రుద్రూరు మండలంలోని రాయకూర్ గ్రామ చెరువులో ఎర్రోళ్ళ నారాయణ (38) బుధవారం రాత్రి చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు చేపల వలకాళ్లకు చుట్టూకుని నీటిలో మునిగిపోయి మృతి చెందాడని పోలీసులు తెలిపారు. గురువారం మృతుని భార్య లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్‌ఐ తెలిపారు.

కల్లూర్‌లో విద్యాజ్యోతి ఉపకార వేతనాల పంపిణీ

కోటగిరి,ఆగస్టు15: పొతంగల్ మండలంలోని కల్లూర్ గ్రామంలో గురువారం ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ విద్యాజ్యోతి స్కాలర్ షిప్ పథకం కింద విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, ఉమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి కమిటీపై వచ్చిన ఆరోపణలు నిరాధారం

బోధన్‌రూరల్,ఆగస్టు15: బోధన్ గ్రామాభివృద్ధిపై వచ్చిన ఆరోపణలు నిరాధారం అని బోధన్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు బాగారెడ్డి అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలో వస్తున్న కథనాలు నిరాధారం అని వాటిని ఖండిస్తున్నామన్నారు. ఒక కోటి 65లక్షలకు సంబంధించి ఆధారాలను వివరించారు. అసత్య ఆరోపణలు చేయడం సరికాదని, ఆరోపణలు నిరూపించాలని, అప్పటి వరకు సమావేశం ఏర్పాటు చేయబోమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు రుద్ర సత్యనారాయణ, కొండ్ర వెంకటి, మాసుల శ్రీనివాస్, గంగుల దాస్, గుంత గంగాధర్, పూజారి లింగం, కుర్మ వీరన్న, సాయిలు, కమల రవి తదితరులు పాల్గొన్నారు.


అవార్డు అందుకుంటున్న జీవీ శంకర్


అవార్డు అందుకుంటున్న డాక్టర్ జయప్రసాద్


నలంద పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన


ధర్పల్లిలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన


ఎర్గట్లలో..


నగరంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో..


సిరికొండ ఎంపీడీవో కార్యాలయంలో..


వర్నిలో జెండావిష్కరణలో ముస్లింసోదరులు


నవీపేటలో...


టీయూలో జెండాను ఎగరవేస్తున్న రిజిస్ట్రార్


ఏడో పోలీస్ బెటాలియన్‌లో..


బాల్కొండలో జెండాను ఎగుర వేస్తున్న ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జిల్లావ్యాప్తంగా సంబరాలు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు

స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు జిల్లావ్యా ప్తంగా అంబరాన్నంటాయి. జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు,పలు పార్టీల నాయకులు స్వాతంత్ర్య సందర్భంగా నాయకుల చిత్రపటాలకు పూల మాలలు వేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధి కారులు, పార్టీ కార్యాలయాల వద్ద నాయకులు అదే విధంగా మండల గ్రామాల్లో ప్రత్యేకాధికారులు, జాతీయ జెండా ను ఎగురవేశారు.

78వస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం జిల్లాకేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీకార్యాలయాలు, వివిధ సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో వాడవాడల మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.నగరంలో కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లాకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జాతీయ జెండాను జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు.పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఆఫీసర్స్ క్లబ్‌లో కలెక్టరేట్ ప్రాంగణంలో అదనపు కలెక్టర్ అంకిత్ జాతీయ జెండాను ఆవిష్కరించగా క్లబ్ ప్రతినిధులు,తదితరులుపాల్గొన్నారు.సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ ఆవిష్కరించారు. జిల్లాపరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ స్పెషల్ ఆఫీసర్, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈవో ఉషా, ట్రైనీకలెక్టర్ సంకేత్, తదితరులు పాల్గొన్నారు. నగరంలో పలు ప్రభుత్వశాఖల అధికారులు,కుల సంఘాల నాయకులు, పలుప్రైవేట్ పాఠశాలల్లో నలం ద స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు ఘనంగానిర్వహించారు.జాతీయజెండాను ఇంగు శ్రీనివాస్ ఆవిష్కరించారు.ఈసందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలుదేశభక్తిని పెంపొందించేలా సాగాయి. ఈకార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు మురళీకృష్ణ, నేహా,పద్మావతి,ప్రకాశం,తదితరులుఉన్నారు.నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ నీతూకిరణ్ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా జతీయపతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్త, డిప్యూటీ మేయర్ ఇద్రీస్‌ఖాన్, కమీషనర్ మందమకరంద్‌తో పాటు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు. టీఎన్‌జీవోస్ మరియు టీడీపీకార్యాలయంలో గురువారం జాతీయ జెండానుపార్లమెంట్ అధ్యక్షుడు దేగాం యాదాగౌడ్ ఎగురవేశారు.ఎల్లమ్మగుట్టలో ఉన్న బీఆర్ఎస్ కార్యాలయంలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను నిర్వహించారు.టీయూలో రిజిస్ట్రార్ ప్రొ.యాదగిరి జాతీయ జెండాను పరిపాలన భవనం ఎదుట ఎగరవేశారు.తెలంగాణ ప్రత్యేక పోలీస్ 7వ బెటాలియన్ డిచ్‌పల్లిలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కమాండెంట్ రోహిణి ప్రియదర్శిని(ఐపీఎస్) జాతీయ జెండాను ఎగరవేశారు. బోధన్ డివిజ్ పరిధిలో గల వివిధ మండలాలు,కోటగిరి మండలంలో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నిర్వహించారు.కమిషనరేట్ కార్యాలయంలోని78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ శాఖలో వేడుకలను సిపి కల్మేశ్వర్ సింగనెవార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలో గల వివిధ మండలాలు, గ్రామాల్లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. ఆర్మూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ బస్వారెడ్డి, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రాజాగౌడ్ జాతీయ జెండాలను ఎగురవేశారు. భీమ్‌గల్‌లో తహసీల్దార్ మహమ్మద్‌షబ్బీర్, ఎంపీడీవో సంతోష్‌కుమార్, సీఐ నవీన్‌కుమార్, ఎంఈవో స్వామి, ఏపీఎం రవీందర్ తమ కార్యాలయాలో జాతీయజెండాలను ఎగురవేశారు.తహసీల్దార్ కార్యాలయంలో, మండల పరిషత్ కార్యాలయంలో, పోలీస్‌స్టేషన్‌లో, పోచంపాడ్ ఇరిగేషన్ కార్యాలయంలో, పోచంపాడ్ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో,మండలంలో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, రైతు వేదికల్లో, పలు పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.కమ్మర్‌పల్లిలో తహసీల్దార్ ఎం అంజనేయులు, ఎంపీడీవో రాజాశ్రీనివాస్, ఎంఈవో ఆంధ్రయ్య, సింగిల్ విండో చైర్మన్‌లు దేవేందర్, కుంట ప్రతాప్ రెడ్డి, బడిల రమేష్ ఏవో అబ్దుల్‌మలిక్ ఏపీఎం,గ్రామాల్లో ప్రత్యేక అధికారులు జాతీయ జెండాలు ఎగురవేశారు.బాల్కొండ ఎమ్మె ల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు.తహసీల్దార్, ఎంపీడీవో, జెండాలను ఆవిష్కరించారు.


బోధన్‌లో జాతీయ ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్మన్


కోటగిరిలో జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్


బోధన్ ఆర్డీవో కార్యాలయంలో..


మెడికల్ కళాశాలలో జెండా ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్


మెండోర పోలీస్‌స్టేషన్‌లో ..


కమ్మర్‌పల్లి ఎంపీడీవో కార్యాలయంలో..


టీడీపీ ఆధ్వర్యంలో జెండా ఎగురవేస్తున్న యాదాగౌడ్


నందిపేటలో ..


డిచ్‌పల్లి ఎంపీడీవో కార్యాలయంలో..


బీఆర్ఎస్ కార్యాలయంలో ..


బీజేపీ కార్యాలయంలో జెండాను ఎగరవేస్తున్న దినేష్


ఆర్మూర్‌లో జాతీయజెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే

సీఎం రైతులను మోసం చేశాడు

- మొత్తం రుణమాఫీ చేయలేదు : మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి

నిజామాబాద్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల ప్రకారం రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయలేదని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. రైతు రుణ మాఫీపై ఆయన గురువారం ప్రెస్‌నోట్ రిలీజ్ చేశారు. ఏకకాలంలో రైతుల మొత్తం రుణమాఫీ చేస్తానని ప్రకటించి ఇప్పటి వరకు చేయలేదని విమర్శించారు. వంద రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేస్తానని చెప్పి మోసం చేశాడని ఆయన విమర్శించారు. రైతు రుణమాఫీ పై దేవుళ్లందరిపైన ప్రమాణం చేసి కూడా పూర్తిస్థాయిలో చేయలేదన్నారు. ఆగస్టు 15లోపే పూర్తిచేస్తామని చెప్పి చేయలేదని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో 36లక్షల మంది రైతులు ఉంటే కేవలం 22లక్షల మంది రైతులకు మాత్రం రుణమాఫీ చేస్తున్నాడని ఆయన విమర్శించారు. రైతులకు రుణ మాఫీ పూర్తిస్థాయిలో చేయాలని మాజీ మంత్రి హరీష్‌రావు చా లెంజ్ విసిరితే చేస్తామని ప్రకటించి ఇప్పుడు కొంతమందికే చేస్తున్నాడని ఆయన విమర్శించారు. ఆరు గ్యారంటీల పేరుమీద కొన్ని మాత్రమే చేసి దబాయించే ప్రయత్నాన్ని కాంగ్రెస్ ప్రభుత్వ నేతలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకనుగుణంగా రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

మోపాల్ ఎస్సైగా యాదగిరిగౌడ్



మోపాల్, ఆగస్టు 15: మోపాల్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా యాదగిరిగౌడ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన గంగాధర్ ఆర్మూర్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నవీపేట ఎస్సైగా ఉన్న యాదగిరిగౌడ్ మోపాల్ ఎస్సైగా బదిలీపై వచ్చారు. ఆయన ఈరోజు బాధ్యతలు స్వీకరించారు.

మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏర్పాటుపై హర్షం

కోటగిరి,ఆగస్టు15: కోటగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏర్పాటు చేయడంపై మాజీ జడ్పీటీసీ హెగ్డోలి శంకర్ హర్షం వ్యక్తం చేశారు. కోటగిరి మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో గురువారం కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శంకర్ పటేల్, కాంగ్రెస్ నాయకులు షహీద్, మనోహర్, పవన్, అనిల్, పాల్గొన్నారు.

నగరంలో భారీ వర్షం

నిజామాబాద్ అర్బన్, ఆగస్టు 15: నగరంలో గురువారం భారీ వర్షం కురిసింది. దీంతో నగ రంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. గత రెండు మూడు రోజులుగా ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు గురువారం కురిసినవర్షం కొంత ఊరటనిచ్చింది. నగరంలో ఒక ప్రాంతంలో భారీ వర్షం పడగా, మరొక ప్రాంతంలో కొద్దిపాటి వర్షం కురిసింది. మిగతా ప్రాంతాల్లో అక్కడక్కాడ కొద్దిపాటి వర్షం పడింది.స్వాతంత్రదినోత్సవ వేడుకలకు వర్షం వల్ల కొంత ఇబ్బంది కలిగింది. పలు లోతట్టు ప్రాంతాలు, ప్రధాన ప్రాంతాలు జలమయమయ్యాయి.

మోపాల్‌కు డీటీని నియమించాలి

మోపాల్, ఆగస్టు 15: మోపాల్ మండలం తహసీల్దార్ కార్యాలయానికి డిప్యూటీ తహసీల్దార్‌ను నియమించాలని తహసీల్దార్ జిల్లా కలెక్టర్‌ను విన్నవించుకున్నారు. ఇక్కడ డిప్యూటీ తహ సీల్దార్‌గా ఉన్న జగదీశ్వరి విధులకు రాకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఈనెల 6వ తేదీన తహసీల్దార్ కలెక్టర్‌కు వ్రాతపూర్వకంగా సమర్పించినట్లు తెలిసింది. త్వరలోనే డిప్యూటీ తహసీల్దార్‌ను నియమించాలని కోరారు.

మాదిగల ఐక్యవేదిక ఏర్పాటు

సిరికొండ ఆగస్టు 15 : సిరికొండ మండలంలో మాదిగల ఐక్యవేదికను మాదిగ యువకులు ఏర్పాటు చేసుకున్నారు. గురువారం సిరికొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసుకున్న సమావేశంలో మండల మాదిగల ఐక్యవేధిక సంఘానికి అధ్యక్షుడిగా రామడుగు గ్రామానికి చెందిన నక్కా రాజేందర్‌ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మహేందర్,నల్ల బుచ్చన్న, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్,కోశాధికారిగా మొట్టల దీపక్,సహాయ కార్యదర్శులుగా సుమన్,నరేందర్,శంకర్ఎన్నికయ్యారు.వీరితో పాటుమరో నలుగురుని సలహాదారులను ఎన్నుకున్నారు. రాజేందర్ మాట్లాడుతూ మండల కేంద్రంలో విశ్రాంతిభవనం ఏర్పాటు కోసం పనిచేయడంతోపాటు మాదిగల ఐక్యత,మాదిగల సమస్యల పరిష్కారానికి పోరాడుతామన్నారు.

జిల్లా కోర్టులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు


కోర్టుఆవరణలో జెండాఎగర వేస్తున్న జిల్లా న్యాయాధికారి సునీతకుంచాల

నిజామాబాద్ లీగల్, ఆగస్టు 15: జిల్లా కోర్టు ఆవరణలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయాధికారి సునీత కుంచాల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితమే ఈస్వాతంత్ర్య దినోత్సవమని అన్నారు. అనంతరం రెండో అద నపు జిల్లా న్యాయాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమం లో మనకు తెలియని వారు ఎంతో మంది బ్రిటిష్‌వారి నుంచి పోరాడి బానిసత్వాన్ని ఖండించి స్వతంత్రులుగా బతికేలా చేసుకున్న పో రాటమే ఈ స్వాతంత్ర్య దినోత్సవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయాధికారులు, సీనియర్, జూనియర్ సివిల్ జడ్జిలు, బార్ అధ్యక్షుడు జగన్మోహన్‌గౌడ్, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంతాని రాజేందర్‌రెడ్డి, సీనియర్ న్యాయవాదులు, జ్యూడిషియల్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

అహ్మద్‌పురకాలనీలో ఘర్షణ

- యువకుడికి గాయాలు


గాయపడిన జునైద్

ఖిల్లా, ఆగస్టు15 :నగరంలోని అహ్మద్‌పురకాలనీలో యురువురి మధ్య జరిగిన ఘర్షణలో యువకుడికి గాయాలు అయ్యాయి. బాధితుడు రెండో టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆటోనగర్‌కు చెందిన ఎండి. జునైద్ తన సోదరుడు అల్మాస్ ఖాన్‌తో కలిసి ఎంఐఎం పార్టీ కార్యాలయానికి వచ్చారు. వీరిని గమనించిన అక్కడే ఉన్న కొందరు యువకులు వీరిపై కర్రలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు.పైగా తమను చంపుతామని బెదిరించినట్లు ఫిర్యాదులో తెలిపారు. దాడి చేసిన వారిలో సుమీర్, అజహర్, ఉమర్, అజ్మత్‌ఖాన్, సైఫ్, అహ్మద్‌ఖాన్, అమాన్‌మిర్జా, ఆమెర్‌లు ఉన్నారని బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఇర్ఫాన్ గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉండి ప్రస్తుతం ఎంఐఎం పార్టీలోకి చేరాడని, జాతీయ జెండా ఎగుర వేయడానికి ర్యాలీతో ఎంఐఎం పార్టీ కార్యాలయానికి రావడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది.వీరి నుంచి తమకు ప్రాణహాని ఉందని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితుల ఫిర్యాదు మే రకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రెండవ టౌన్ ఎస్ఐ యాసిర్ అరాఫత్ తెలిపారు.